క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ వలంటీర్లు

రాజాం సిటీ: పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతని జీఎంఆర్ ఐటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి.ఎస్.ప్రసాద్ అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్స వాన్ని పురస్కరించుకుని పట్టణ పరిధి బుచ్చెం పేట గ్రామంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని క్రమేనా తగ్గించాలని సూచించారు. అంతకుముందు సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. రెడ్‌క్రాస్ సభ్యులు పెంకి చైతన్యకుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ విద్యార్థు లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణకు అవకాశం

బొబ్బిలి: జూన్ 30 2025కి ముందు ఆమోదం పొందని రిజిస్టర్డ్ సేల్‌డీడ్ ఉన్న ప్లాట్లను క్రమ బద్ధీకరిం చుకునేందుకు దరఖాస్తు చేయొచ్చని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి తెలిపా రు.దీనికి సంబంధించిన నిబంధనలను సోమ వారం ఇక్కడి మున్సిపల్ కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు, లేఅవుట్లు ఉన్న వారు క్రమబద్ధీకరించుకునేం దుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

టీచర్ హ్యాండ్ బుక్ ప్రకారం బోధన

రామభద్రపురం: విద్యాశాఖ అందించిన టీచర్ హ్యాండ్ బుక్ ప్రకారం విద్యార్థులకు పాఠ్యాం శాలు బోధించాలని ఎంఈఓ తిరుమల ప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎస్.చింతల వలస ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఆయన తనిఖీలు చేశారు.పాఠశాల పరిసరాల తో పాటు రికార్డులు పరిశీలించారు.ఉపాధ్యా యులతో మాట్లాడుతూ ఏరోజు ఏ చాప్టర్,ఏ టాపిక్ ఎలా చెప్పాలో తేదీలతో సహా టీచర్ హ్యాండ్ బుక్‌లో పొందుపరిచారని, దానిని అనుసరించాలని చెప్పారు. పిల్లలు పాఠశాలకు హాజరుకాకుంటే ఎందుకు హాజరు కాలేదో వారి తల్లిదండ్రులను అడిగి తెలుసుకునే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.

గ్రంథాలయాల ఆధునికీకర ణకు చర్యలు



మాట్లాడుతున్న రామమూర్తినాయుడు

బొబ్బిలి: రాష్ట్రంలోని అన్ని శాఖా గ్రంథాల యాలను పూర్తిస్థాయిలో ఆధునీకరి స్తామని గ్రం థాలయ పరిషత్ రాష్ట్ర సభ్యునిగా నియమితు లైన రౌతు రామమూర్తి నాయుడు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక శ్రీనిధి డీజీ పాఠశాలలో విలేకరులతో మాట్లాడారు. గ్రంథాలయాలకు పూర్వ వైభ వాన్ని తీసుకొచ్చేందుకు సహబోర్డు సభ్యు లు,చైర్మన్‌తో కలిసి పనిచేస్తానన్నారు. ఇప్పటికే చైర్మన్ పి.రామ సుబ్బారెడ్డి తనతో మాట్లాడి నట్టు చెప్పారు. విశాఖలో మరో కొత్త సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. లైబ్రరీల డిజిటలైజేషన్‌కు, అన్ని రకాల గ్రంథాలు, పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. తనకు ఈ పదవి వచ్చేం దుకు కృ షి చేసిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.


హామీలు అమలు చేయకుండా కాలయాపన



లోతుగెడ్డలో చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మెంటాడ: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్‌తో కాలయాపన చేస్తోందని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రాయిపల్లి రామా రావు, ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు ఆరోపిం చారు. మండలంలో లోతుగెడ్డ, జగన్నాథపురం , ఆండ్ర గ్రామాల్లో సోమవారం 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. సర్పంచ్ ప్రసాద్, వైస్ సర్పంచ్ పైడపునాయుడు, జేసీఎస్ కన్వీనర్ త్రినాథ్, నాయకులు కుంచు వెంకటనా యుడు, బాబు అప్పారావు, అగ తాన త్రినాథ్, గెద్ద రామకృష్ణ, అచ్చం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ డైరీ ఆవిష్కరణ



డైరీలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంతకవిటి: మాదవరాయపురం ప్రాథమిక పాఠశాలలో స్కూల్ డైరీని ఎంఈఓ సీహెచ్. భాస్కరరావు ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు వాటిని అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు స్కూల్ డైరీ రూపొందించి విద్యార్థులకు అందించడం అభి నందించదగ్గ విషయమన్నారు. హెచ్ఎం జి.భాస్కరరావు, ఉపాధ్యాయులు సీహెచ్.జ గన్‌మోహనరావు పాల్గొన్నారు.

ఏడాదికేడాది పెరుగుతున్న పెట్టుబడి



లక్ష్మీపురం గ్రామ సమీపంలో వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలు

- ఖరీఫ్.. చాలా కాస్ట్లీ
- పెరిగిన పెట్టుబడులు
- వ్యవసాయ కూలీల కొరత
- గతంలో కంటే ఎకరానికి రూ.2 వేల వరకు అదనపు బరువు
- ప్రభుత్వం నుంచి అందని పెట్టుబడి సాయం, యంత్ర పరికరాలు

రాజాం: ఖరీఫ్ వ్యవసాయం ఏడాదికేడాది కాస్ట్ లీగా మారుతోంది. కూలీల కొరత, ప్రతికూల వాతావరణ పరిస్థితులు రైతులపై అదనపు భారాన్ని మోపుతున్నా యి. గతంలో కంటే ఈఏడాది అంతటా ఒకేసారి ఖరీఫ్ వరి నాట్లు ప్రారంభమయ్యాయి. వర్షాలు సకాలంలో కురవక పోవడం, కాలువలు ఉన్న చోట అనుకున్న సమ యానికి పొలాలకు సాగునీరు అందకపోవడం వెరసి రైతులకు ఇబ్బందులు తెచ్చిపెట్టాయి.

యంత్రసాయమేది..?

గత ప్రభుత్వంలో వైఎస్సార్‌యంత్ర సేవా పథకం ద్వారా రైతులకు దుక్కి ట్రాక్టర్లు పీఏసీఎస్ కేంద్రా లు, రైతు మిత్ర సంఘాల ద్వారా లభించేవి. ఎరు వుల కొరత ఉండేది కాదు. ముందస్తు ప్రణాళికల ఆధారంగా సాగునీటి సమస్య అధిగమించేవారు. వీటికి తోడు నూతన యాజమాన్య పద్ధతులు ద్వారా డ్రమ్ సీడర్ వాడడం, శ్రీ వరి సాగు చేయడం, వెద పద్ధతిలో వరి పంట సాగు చేయడం చేసేవారు. ప్రస్తుతం ఈ పంటలు సాగు తగ్గడం, ఆధునికత కరువవ్వడంతో రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. కూటమి ప్రభుత్వంలో యంత్ర సేవా పథకం అమలు కాకపోవడంతో రైతులపై పెట్టుబడి భారం పడుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రైతులకు ఒక్క రూపాయి కూడా సాగు పెట్టుబడి సాయం అందించలేదు.



పాగిరి వద్ద వరి ఆకుతీత పనుల్లో బిజీగా రైతు కూలీ

అమాంతం పెరిగిన కూలీల వేతనం

గతేడాది వరకు నియోజకవర్గంలో వరి పనుల్లో మగ వారికి రూ. 600 కూలి ఉండేది. వరి ఆకు తీత, మోతల పనులను ఎక్కువగా మగకూలీలు చేసేవారు. వీరితో పాటు ఈ పనులు చేసే మహి ళా కూలీలకు కూడా ఇదే వేతనం చెల్లించేవారు. ఈ ఏడా ది ఈ వేతనాలు పెరిగాయి. వరి ఆకు తీతలకు మగవారికి రూ. 700 ఇవ్వాల్సి వస్తోంది. వీటితో పాటు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచే యాలి. అన్నిచోట్ల ఒకేసారి పనులు ప్రారంభం కావడంతో ఈ ధరకు కూడా కూలీలు లభించడం లేదు. దీంతో రైతులే ఇంటిల్లిపాది కలిసి పొలం పనులు చేసుకుంటున్నారు. కొన్నిచోట్ల కాంట్రాక్ట్ ప్రాతిపదికన వ్యవసాయ పనులు కూలీలకు అప్ప గిస్తు న్నారు. ఎకరానికి నలుగురు ఆకుతీత కూలీలు అవసరమవుతోంది. గతేడాది కంటే ఆకు తీతలకే ఎకరానికి రైతు రూ. 500 అదనంగా చెల్లించాల్సి వస్తోంది. గతంలో వరి నాట్లు వేసే మహిళా కూలీలకు ఒక్కొక్కరికీ రోజుకు రూ. 200 చెల్లించేవారు. ఇప్పుడు రూ. 250 నుంచి రూ.300 మధ్య చెల్లిస్తున్నారు. అయినప్పటికీ రోజువారీ కూలీ ప్రాతిపదికన మనుషులు లభించడంలేదు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎకరా విస్తీర్ణంలో ఉబాలకు రూ.1,500 చెల్లిస్తే మహిళా కూలీలు వస్తున్నారు. గతంలో రూ.1,000 చెల్లిస్తే సరిపో యేది. ఎకరా పొలంలో వరి సాగు చేసేందుకు ముందుగా నారు పోసేందుకు విత్తనాలకే రూ. 800 అవుతుంది. దమ్ము చేసేటప్పుడు ఎకరానికి దుక్కికి రూ. 2 వేలు, ఎరువులకు రూ. 1200, వరి నారుతీతకు రూ. 2800లు. ఉబాలకు రూ. 1,500 చొప్పున మొత్తం రూ. 6,300ల వరకు పెట్టుబడి అవుతుంది. ఈ పంట చేతికందేందుకు నాలుగు నెలల సమయం పడుతోంది. ఈసమయంలో పెట్టుబడి మరో రూ. 6 వేలు, కోతలు, నూర్పిడికి మరో రూ. 5 వేలు ఇలా మొత్తం ఎకరా సాగుకు ఈ ఏడాది రైతుకు రూ. 17 వేల నుంచి రూ. 18 వేలు పెట్టుబడి దాటనుంది. దీంతో వ్యవసాయం పై రైతులు పెదవి విరిచే పరిస్థితి కనిపిస్తోంది. రాజాం నియోజకవర్గంలో 42 వేల ఎకరాల్లో ఈ ఏడాది ఖరీఫ్ వరి సాగుకు సిద్ధం కాగా, అన్నిచోట్లా ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

చాలా ఇబ్బంది పడుతున్నాం..



నిన్నమొన్నటివరకు వర్షాలు లేవు, కాలువల ద్వారా సాగునీరు రాలేదు. తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ఇప్పుడు ఒకే దఫా అన్నిచోట్లా వరి నాట్లు ప్రారంభమయ్యాయి. కూలీల కొరత ఉంది. మగకూలీకి రూ. 800 ఇస్తామన్నా దొరకడం లేదు. ఇంటిల్లపాది కష్టపడినా ఒకరిద్దరు కూలీల అవసరం ఏర్పడుతోంది.

– తాడ్డి గోపాలకృష్ణ, రైతు, లక్ష్మీపురం, రాజాం

బాగా డిమాండ్



రైతు వారీ పనులకు బాగా డిమాండ్ ఉంది. కూలీల కొరత కారణంగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వ్యవసాయ పనులు చేయించాల్సి వస్తోం ది. గతంలో కంటే పెట్టుబడు లు పెరిగాయి. ఇంటిల్లపాది కష్టపడినా ఎక రానికి దమ్ములు పట్టే సమయంలోనే రూ.6 వేల వరకు మదుపులు పెట్టాల్సి వస్తోంది.

– శనపతి జంపయ్య, రైతు, పాగిరి, రాజాం మండలం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ఇట్లామామిడిపల్లి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సీఐ నారాయణరావు

రామభద్రపురం: రోజురోజుకూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి సీఐ కె.నారాయణరావు సూచిం చారు.ఇట్లామామిడిపల్లి గ్రామంలో ప్రజలు,యువ తకు సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న వారు కూడా ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతుండడం ఆందోళన కలిగిస్తోంద న్నారు. కొరియర్ పేరుతోనూ మోసాలు జరుగుతు న్నాయని, చైల్డ్‌పోర్నోగ్రఫీ, డిజిటల్ అరెస్టులు, ఓటీపీ మోసాలు, లోన్ యా ప్, హనీట్రాప్, లాటరీల పేరుతో,డెబిట్ కార్డు, ఇన్‌స్టాగామ్ మోసా లు, రూ.10 లక్షలు పెట్టుబడి పెడితే రూ.10 కోట్లు ఇస్తామని, వీడియో కాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారన్నారు. ఇటీ వల రామభద్రపురం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు ఇన్‌స్టాగామ్‌లో ఫేక్ ఐడీ ద్వారా బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడిన వ్యక్తి అతితక్కువ సమ యంలోనే పోలీసులకు పట్టుబడడంతో నిందితు డిపై సైబర్,పోక్సో కేసు నమోదు చేశామని, ఇప్పుడు జైలు జీవితం అనుభవిస్తున్నాడని తెలిపారు. స్మార్ట్ ఫోన్లను మంచి కోసం ఉపయోగిం చాలని, యువత సోషల్ మీడియాలో ఫేక్ ఫొటో లను చూసి ఆకర్షణకులోనై మోసపోవద్దని సూచిం చారు. మొబైల్‌కు వచ్చే లింక్‌లపై క్లిక్ చేయొద్దని,సై బర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 1930 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజాం సిటీ: పట్టణంలోని చీపురుపల్లి, బొబ్బిలి రోడ్డు ప్రాంతాలకు మంగళవారం విద్యుత్ సర ఫరాలో అంత రాయం కలగనుందని విద్యుత్ శాఖ డీఈఈ ఫణీంద్రకుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను మార్చనున్న నేప థ్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

సచివాలయాల్లో తనిఖీలు



ఒమ్మి సచివాలయంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

రాజాం: మండలంలోని ఒమ్మి, కంచరాం, బొద్దం తదితర గ్రామ సచివాలయాల్లో ఎంపీ డీఓ వి.శ్రీనివాసరా వు సోమవారం తనిఖీ లు చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. సమస్యలపై ప్రజలు అందించే అర్జీలకు సకా లంలో పరిష్కారం చూపాలని,సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. అంతకుముం దు మండల పరిషత్ కార్యాల యంలో పం చాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చి గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి వనరుల క్లోరినేషన్,తదితర అంశాలపై సూచన లు చేశారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి



మాట్లాడుతున్న స్త్రీనిధి డీజీఎం కృష్ణంనాయుడు

వంగర: డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి రుణాలను సకాలంలో చెల్లించేలా చూడా లని స్త్రీనిధి డీజీఎం ఎస్. కృష్ణంనాయుడు వెలుగు సిబ్బందికి సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సిబ్బందితో సోమవారం ఆయన సమావేశమయ్యారు. స్త్రీనిధి రుణాల రికవరీలో వంగర మండలం వెనుకంజలో ఉం దని, సిబ్బంది అలసత్వం వహించొద్దన్నారు. గ్రామాల వారీగా ప్రణాళికలు రూపొందించు కొని రికవరీ చేపట్టాలన్నారు. అలాగేఈ ఏడాది స్త్రీనిధి రుణ లక్ష్యాలను సకాలంలో అధిగమిం చాలన్నారు. ఏజీఎం చిట్టిబాబు, స్త్రీనిధి మేనే జర్ యు.సుధాకర్, ఏపీఎం తెర్లి మంగమ్మ, ఎం ఎంఎస్ అధ్యక్షురాలు రామలక్ష్మి, సీసీలు పాల్గొ న్నారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం



మాట్లాడుతున్న రామ్మూర్తినాయుడు, తదితరులు

రాజాం సిటీ: రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ప్రజలపై పెనుభారం పడుతోందని, వెంటనే స్మార్ట్ మీటర్ల ఏర్పా టు ప్రక్రియను నిలిపివేయాలని, అలాగే ట్రూఆఫ్ చార్జీలను తక్షణమే రద్దుచేయాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకుడు సీహె చ్.రామ్మూర్తినాయుడు డిమాండ్ చేశారు. మండ లంలోని రాజయ్యపేట గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యం లో సోమవారం నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీల పై రాష్ట్రవ్యాప్తంగా 'బాదుడే బాదుడు' కార్యక్రమం నిర్వహించిన చంద్రబాబునాయుడే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను బాదడం మొదలు పెట్టారని మండిపడ్డారు. ఎక్కడైనా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే వాటిని పీకేయండి, పగల గొట్టండని అప్పటి లో యువగళం కార్యక్రమంలో ప్రజలకు లోకేష్ పిలుపునిచ్చారని, ఇప్పుడు వాటిని ఏర్పాటు చేయడం మోసం కాదా అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుందని దుయ్యబట్టారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృ తం చేస్తామని, ఆగస్టు 5న విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలు చేపడతామని తెలిపారు. ప్రజాసంఘాల నాయకులు సత్యారావు, శ్రీనివాస రావు, సురేష్, ఆదయ్య, శంకరరావు, ఆదినారాయ ణ, రాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చర్యలతో సంక్షోభంలో విద్యారంగం

- పీ–4 అంటూ దత్తత పనులు అప్పగిస్తే బహిష్కరిస్తాం
- 60వేల మంది ఉపాధ్యాయులకు రెండు నెలలుగా అందని జీతాలు
- పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు



మాట్లాడుతున్న ఈశ్వరరావు

బొబ్బిలి: ప్రభుత్వ అనాలోచిత చర్యలతో విద్యారం గం సంక్షోభంలోకి వెళుతోందని పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి ఈశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక తాండ్ర పాపారాయ ప్రాథమిక పాఠశాలలో యూటీ ఎఫ్ డివిజినల్‌స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పీ–4 కార్యక్రమంలో భాగంగా కుటుంబా లను దత్తత తీసుకోవాలని ఉపాధ్యాయులను బల వంతం చేస్తే ఆకార్యక్రమాన్ని బహిష్కరిస్తామని చె ప్పారు. పాఠాలు బోధించనీయకుండా యోగాంధ్ర, మెగాపేరెంట్స్‌డే వంటి కార్యక్రమాలకు ఉపాధ్యా యులను ఉపయోగించడమే కాకుండా యాప్‌ల భా రం మోపిన ప్రభుత్వం ఇప్పుడు పీ–4 బాధ్యతలు కూడా అప్పగించడం సరికాదన్నారు. రెండు నెలలు గా 60వేల మంది ఉపాధ్యాయులు జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డీఏలు, పీఆర్‌సీ కానరావడం లేదన్నారు. ముందు ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకు లు కె.విజయగౌరి మాట్లాడుతూ పాఠశాలలు తెరచి నేటికి 45 రోజులు కావస్తున్నా కోర్సులపై దృష్టి పె ట్టనీయకుండా బోధనేతర పనులు చేయాలని ప్రభు త్వం ఒత్తిడి తెస్తోందని, అసలు రాష్ట్ర ప్రభుత్వ విధా నాలు విద్యాశాఖను బాగు చేయడానికా..? నాశనం చేయడానికా అని ప్రశ్నించారు. జిల్లా సహాధ్యక్షుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠా లు చెప్పే ప్రశాంతత కల్పించి, వేతనాలు చెల్లించా ల ని డిమాండ్ చేశారు. బోధనేతర పనులు రద్దు చేయా లని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కస్తూరి మా ట్లాడుతూ ప్రభుత్వ విద్య పట్ల పాలకులకు చిత్తశుద్ధి ఉండాలన్నారు. బొబ్బిలి, రామభద్రపురం,బాడంగి తెర్లాం మండలాల కార్యవర్గాలు పాల్గొన్నాయి.

హామీలపై కూటమిని నిలదీయండి



'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో శంబంగి తదితరులు

- 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'లో మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్, ఇతర హామీలను ఎప్పుడు నెరవేర్చుతారో చెప్పాలని సుపరి పాలనలో తొలిఅడుగు పేరుతో ఇళ్లకు వచ్చే టీడీపీ కూటమి నాయకులను ఎక్కడిక క్కడ నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే, బొబ్బిలి నియోజ కవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి శంబంగి వెం కట చినఅప్పలనాయుడు ప్రజలకు సూచించారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని తొమ్మిదో వార్డులో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి శంబంగి ఇంటింటికీ వెళ్లి మహిళలు,వృద్ధు లు,యువతతో మాట్లాడి కూటమి ప్రభుత్వ హామీ ల అమలుపై ప్రశ్నించారు. పలువురు మహిళలు స్పందిస్తూ ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్ తో పాటు ఏ పథకాలనూ అమలుచే యడం లేదని శంబంగికి చెప్పారు. ఈసందర్భం గా శంబంగి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజాసంక్షేమం కోసం జగన్‌మోహన్ రెడ్డి పథకాలను అమలు చేస్తుంటే రాష్ట్రం శ్రీలంకలా అవుతోందని విమర్శించిన చంద్రబాబు అండ్ కో ఎన్నికల్లో అంతకు మించి హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇంకా హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఏడాదిలోనే లక్ష కోట్ల రూపాయల కు పైగా ఈ ప్రభుత్వం అప్పు చేసిం దని, ఆ డబ్బులతో ఏ పథకాలు అమలు చేశారు, ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. జగన్ మోహన్‌రెడ్డి పాలనలో యువత, విద్యార్థులు, కార్మికులు, మహిళలు, రైతులు ఇలా అన్ని రంగాల వారూ పథకాల ద్వారా ప్రయోజనాలు పొందార న్నారు. కరోనా వంటి కష్ట కాలంలోనూ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. మొదటి ఏడా దిలోనే అన్ని హామీలను అమలు చేసి వాటిని ఐదేళ్ల పాటూ కొనసాగించిన జగన్ పరిపాలనకూ చంద్ర బాబు పరిపాలనను సరిపోల్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములను కారుచౌక గా తమ అస్మదీయులకు అప్పగించడంలో ప్రస్తుత ప్రభుత్వం ముందంజలో ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు ఇంటి గోపాలరావు, ఎస్.వి. మురళీ కృష్ణారావు, వైఎస్సా ర్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బోడిగంజి రమేష్ నాయుడు, పార్టీ అనుబంధ విభాగాల జిల్లా కార్య దర్శి శంబంగి వేణుగోపాలనాయుడు, సీనియర్ నాయకు లు తూముల భాస్కరరావు, వార్డు ఇన్ చార్జి కె.హరిబాబు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరువుల కృతిమ కొరత సృష్టిస్తే చర్యలు



రాజాం: రాజాంలోని ఎరువుల గొడౌన్‌లో నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు



బాడంగి: బాడంగిలోని ఎరువుల దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ మధుసూదనరావు

రాజాం/బాడంగి/రామభద్రపురం/ రేగిడి: వ్యాపా రులు ఎవరైనా ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి నా, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. రాజాం పట్టణం, మండలంలోని ఎరువుల దుకా ణాల్లో రాజాం మం డల స్పెషల్ ఆఫీసర్, ఫెర్టిలైజర్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.విజయ్‌కుమార్, ఏడీఏ కె.చంద్రరావు, ఏఓ రఘునాథ్, బాడంగిలోని ఎరువుల దుకాణాల్లో బొబ్బిలి డివిజన్ ఏడీఏ మధుసూదనరావు, ఏఓ సూర్యప్రకాష్, రామభద్రపురం మండల కేంద్రంలో, ఆరికతోటలోని ఎరువుల దుకాణాల్లో మండల ప్రత్యే కాధికారి జి.ప్రశాంత్‌కుమార్, ఏఓ శివ, రేగిడి మండ లంలోని ఉంగరాడమెట్ట వద్ద ఎరువుల దుకాణాల్లో ఏఓ బి.శ్రీనివాసరావు సోమవారం తనిఖీలు చేశారు. దుకాణాల్లో ఎరువుల నిల్వలు, రికార్డుల నిర్వహ ణను పరిశీలించారు. రోజూ స్టాకును రికార్డుల్లో నమోదుచేయాలని, ఎరువుల నిల్వలు, ధరల వివ రాలను దుకాణం వద్ద నోటీస్ బోర్డులో పొందుపర చాలని దుకాణాల నిర్వాహ కులను ఆదేశించారు. రైతులు ప్రతీ కొనుగోలుకు బిల్లు తీసుకోవాలని, నానో యూరియా, డీఏపీని వాడాలని సూచించారు.

ఆటోడ్రైవర్లకు అవగాహన



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌ఐ

తెర్లాం: మండలంలోని కూనాయివలసలో ఆటోడ్రై వర్లకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్ఐ సాగర్‌బాబు ఆదేశాల మేరకు ఏఎస్ఐ భాస్కరరావు సోమవారం అవగాహన కల్పించారు. ఏఎస్ఐ భాస్కరరావు మాట్లాడుతూ లైసెన్స్‌తో పాటు వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, లేకుంటే అపరాధ రుసుం విధిస్తామన్నారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని చెప్పారు. మద్యం తాగి వాహనం నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మంత్రి సంధ్యారాణికి మతిమరుపు ఎక్కువైంది



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మెంటాడ: రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి మతిమరుపు ఎక్కువ అయి నట్లు ఉందని ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు, మం డల వైఎస్సార్‌సీపీ నాయకులు ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలే కరుల సమావేశంలో సన్యాసినాయుడు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రాయిపల్లి రామారావు మాట్లాడారు. ఆండ్ర రిజర్వాయర్ నీటి విడుదల కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి మాట్లాడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హు లందరికీ సంక్షేమ పథకాలు, పింఛన్లు అందాయని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని అన్నారు. కానీ మంత్రి మాత్రం గత ప్రభు త్వంలో టీడీపీ వారికి పథకాలు అందలేదని, పింఛన్లు తీసేశారని, ఆండ్ర రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదనడం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ కాలంలో మంత్రి రాష్ట్రం లోనే ఉన్నారా లేకా విదేశా ల్లో ఉన్నారా అని ప్రశ్నిం చారు. ఆండ్ర రిజర్వాయర్‌కు గత ప్రభుత్వంలో సుమారు రూ.17 కోట్ల జైకా నిధులు విడుదలయ్యా యని, వాటితోనే ఎలక్ట్రికల్ గేట్లు, ప్రధాన కాలువల కాంక్రీట్ పనులు, చిన్న కాలువలకు గేట్లు అమర్చా రని గుర్తు చేశారు. రిజర్వాయర్ నుంచి నీటిని విడు దల చేసిన మంత్రికి అవేవి కనిపించలేదా అని ప్రశ్నించారు. అబద్ధాలు, మోసాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూడొద్దని, అవి ఎన్నాళ్లూ సాగవన్నారు. పింఛన్ డబ్బులను కూటమి ప్రభు త్వం పెంచిందని మంత్రి చెబుతున్నారని, కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వం ఎన్ని లక్షల మందికి పింఛన్ తొలగించిందో ఆమె చెప్పడం లేదన్నారు. కూటమి ఏడాది పాలనలో ఒక్కరికి కూడా కొత్తగా పింఛన్ మంజూరు చేయలేదన్నారు. సీఎం చంద్ర బాబు చేసిన మోసాలను ఇంటింటికీ వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుల చొక్కా పట్టుకొని నిల దీయాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారని, ఎన్నికల హామీలన్నీ అమలు చేసి, పార్టీలకతీతంగా పథకాలు అందజేసినందుకు మమ్మల్ని నిలదీయ లా..?, లేక సూపర్‌సిక్స్‌తో పాటు వందల హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు చేయనం దుకు కూటమి నేతలను ప్రజలు చొక్కా పట్టుకొని నిలదీయాలో మంత్రి చెప్పాలన్నారు. మంత్రి తాను చేసిన వ్యాఖ్యలపై ఒకసారి ఆత్మ విమర్శ చేసు కోవాలని హితువుపలికారు. మండల జేసీఎస్ కన్వీనర్ కనిమెరక త్రినాథ్, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి సురెడ్డి హైమావతి, నాయకులు బాయి అప్పారావు,గెద్ద రామకృష్ణ, అగతాన త్రినాథ్ పాల్గొన్నారు.

శక్తి టీమ్‌ల ఏర్పాటుకు సిద్ధం కావాలి



మహిళలు, విద్యార్థినుల రక్షణపై హెచ్‌సీ మంగమ్మతో చెప్పిస్తున్న డీఎస్పీ భవ్యారెడ్డి

బొబ్బిలి: ప్రభుత్వ, ప్రైవే టుపాఠశాలలు,కళాశాల ల్లో శక్తిటీమ్‌ల ఏర్పాటుకు యాజమాన్యాలు సిద్ధం కావాలని డీఎస్పీ జి.భవ్యారెడ్డి సూచించారు.పట్ట ణంలోని సర్కిల్‌కార్యాలయంలో మండలం,పట్ట ణంలోని పాఠశాలల హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు,యా జమాన్యాలతో సోమవారం సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా సంస్థల్లో తరగతికి అయిదుగురు చొప్పున విద్యా ర్థినులు శక్తి టీమ్‌గా ఏర్పడాలన్నారు. ఆతరగతిలో ఏదైనా సమస్యవస్తే సభ్యులు పీఈటీ ద్వారా పోలీ సులకు సమాచారమిచ్చేలా శిక్షణ ఇవ్వాలన్నారు. శక్తియాప్ వినియోగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. మహిళలు, విద్యార్థినులకు రక్షణ ఇవ్వ డం ఎలా అన్న విషయాలను ఈ శక్తి టీమ్‌ల ద్వారా అవగతమవుతుందన్నారు. పూర్వానుభవమున్న హెచ్‌సీ మంగమ్మ ద్వారా మహిళల రక్షణకు తీసుకో వాల్సిన చర్యలపై వారికి వివరణాత్మకంగా చెప్పిం చారు. ఎస్ఐ రమేష్‌కుమార్,ఎంఈఓ వాసు,లీగల్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.